క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి విరాళం



నర్మెట: మండలకేంద్రంలోని అతిపురాతన సీతారామాంజనేయ ఆలయానికి అదనపు స్థలం కొనుగోలు నిమిత్తం దాతలు శనివారం రూ.61,116 అందజేశారు. ఈసందర్భంగా ప్రధాన అర్చకులు ప్రయాగ నాగభూషణ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీకి మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి రూ.51,116, గంగం ప్రవీణ్‌రెడ్డి రూ.10 వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు జంగిటి అంజయ్య, బిజ్జ సత్యనారాయణ, గజ్జెల్లి శ్రీశైలం, ఉపాధ్యాయుడు ఎలగొండ రవి, జంగ శ్రీనివాస్, గంగం సంజీవ రెడ్డి, మానస పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి



పాలకుర్తి: గణపతి నవరాత్రి ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. శనివారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల పరిధిలో ఉత్సవాల నిర్వహణకు బాధ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్సైలు ప్రసన్న ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణకు బాధ్యులను పిలిచి వారికి అవగాహన కల్పించారు. ఎస్సై లింగారెడ్డి, దేవరుప్పుల సృజన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



బచ్చన్నపేట: ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని అనారోగ్యం వస్తే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలని ఏఎస్ఎం ప్రణీత సూచించారు. మండలంలోని బండనాగారంలో శనివారం ఇంటింటా ఫీవర్ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచి ఈగలు, దోమలు వ్యాప్తి చెందుతాయని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. దోమకాటుతో డెంగీ వంటి ప్రమాదకర జ్వరాలు వస్తాయని తెలిపారు. డెంగీని తొలిదశలో గుర్తిస్తే సులువుగా నివారించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త ఇజ్జగిరి అనిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

పాలకుర్తి: తెలుగు విశ్వవిద్యాలయంకు తెలంగాణ ఆది కవి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలని కోరుతూ మార్గం ఫౌండేషన్, స్టూడెంట్ ఫర్ సేవా ట్రస్టుల ప్రతినిధులు శనివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. శనివారం తొర్రూరులో వారిని కలిసి వినతిపత్రం అంజేసిన వారిలో మార్గం లక్ష్మీనారాయణ, మార్గం సాయి సందీప్ తేజ, శ్యాంసుందర్ రెడ్డి, సోమన్న, యాకయ్య ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మొక్కలు నాటాలి

బచ్చన్నపేట : ప్రతి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు తప్పకుండా మొక్కలను నాటాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మనోహర అన్నారు. శనివారం మండలంలోని ఆలింపూర్‌లోని అంగన్‌వాడీ సెంటర్లు గల ప్రాథమికోన్నత పాఠశాలలో మొక్కలను నాటారు. పదవీ విరమణ పొందిన ఆయా గాజుల వీరమ్మకు సన్మానం చేశారు. ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. హెచ్ఎం స్వర్ణతార, ఉపాధ్యాయులు నర్సమ్మ, కోటీశ్వరి, భానుప్రకాశ్, అంగన్‌వాడీ టీచర్లు సుంకోజు రజిత, కవిత, రమాదేవి, విజయలక్ష్మి, వినోద, ప్రేమలక్ష్మి, లక్ష్మి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్థికస్వావలంబన సాధించాలి

రఘునాథపల్లి: మహిళలు ఆర్థికస్వావలంబన సాధించాలని ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం జరిగిన నవభారతి మండల సమాఖ్య 15వ మహసభలో ఆయన మాట్లాడారు. మహిళలు రుణాలు వినియోగించుకుంటూ పొదుపు, అప్పు సకాలంలో చెల్లించడంతో పాటు పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తూ సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. మహిళా సంఘాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా మండల సమాఖ్య, వీఓఏలు పని చేయాలని సూచించారు. మహసభలో ఏడాది పాటు జరిగిన ఆర్థిక ప్రగతిని ఏపీఎం సారయ్య వివరించారు. మాజీ ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీసీలు రీనావతి, భాగ్యలక్ష్మి, ఉమాదేవి, సరోజన, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి యశోద, సహాయ కార్యదర్శి రేణుక, స్వర్ణలత, ఎంఎస్ఏ శివారెడ్డి, సీఓ అంబిక పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- ఘన్‌పూర్ యూపీహెచ్‌సీ సందర్శన

సాక్షి ఎఫెక్ట్..

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ వ్యాప్తంగా అస్తవ్యస్తంగా మారిన పారిశుద్ధ్యంతో ప్రబలుతున్న విషజ్వరాలపై 'మంచం పట్టిన గ్రామాలు' శీర్షికన 'సాక్షి'లో ఈనెల 28న ప్రచురితమైన కథనానికి స్పందించిన కలెక్టర్ శనివారం ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా రిజిస్టర్లు, ఫైళ్లను పరిశీలించి ఔట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్ల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. జ్వరం ఎప్పుడు వచ్చింది.. ఆస్పత్రికి ఎప్పుడు వచ్చారు.. వైద్యసేవలు ఎలా ఉన్నాయి.. వైద్యులు అందుబాటులో ఉన్నారా.. మందులు ఇస్తున్నారా తదితర వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ



రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్‌బాషా

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని అన్నారు. డెంగీ, గున్యా, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. యూపీహెచ్‌సీలో రోజూ 250 వరకు ఓపీ ఉండడం జ్వరాల తీవ్రతకు అద్దం పడుతోందని, డెంగీ లక్షణాలు ఉంటే చికిత్స చేస్తారని, అవసరమైతే అదనపు పడకలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న హెల్త్‌క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవీందర్‌గౌడ్, ఆర్‌డీఓ డీఎస్ వెంకన్న, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుధీర్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ మధుసూదనాచారి, డాక్టర్



వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్

అజయ్‌కుమార్, డాక్టర్ సంధ్య, డాక్టర్ రవికుమార్, డాక్టర్ సుమన్, సీహెచ్‌ఓ వెంకటస్వామి, డీపీఎంఓ మురహరి ఉన్నారు. అనంతరం స్థానిక పాత గాంధీ చౌరస్తా సమీపాన ఉన్న మోతె ఆస్పత్రిని కలెక్టర్ సందర్శించారు. వార్డులు, సౌకర్యాలను పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. ర్యాపిడ్ టెస్టులతో కాకుండా ఎలిసా టెస్టుతో డెంగీని నిర్ధారించాలన్నారు. రోగులకు అవసరమైన సౌకర్యాలు ఉండాలని, వైద్యుల పేర్లతో పాటు వివరాలను నోటీస్‌బోర్డుపై డిస్‌ప్లే చేయాలని ఆదేశించారు. యూజర్ చార్జీలు, ఎక్స్‌రే, రక్తపరీక్షలు తదితర వాటికి రేట్ల పట్టిక ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇవన్నీ పాటించకుంటే రోజుకు రూ.25వేల చొప్పున జరిమానా విధిస్తామని హెచ్చరించారు. డాక్టర్లు నవనీత్‌కుమార్, నాగరాజు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ అనీల్ పాల్గొన్నారు.

టెక్స్‌టైల్ పార్క్ అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభం

లింగాలఘణపురం: మండలంలోని కళ్లెం-ఏనెబావి గ్రామాల మధ్య ఉన్న టెక్స్‌టైల్ పార్క్‌కు మాణిక్యాపురం నుంచి చేపట్టాల్సిన అప్రోచ్ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. మాణిక్యాపురం గ్రామం చివరి నుంచి 700 మీటర్ల వరకు అప్రోచ్ రోడ్డు వేయడానికి 2021 అక్టోబర్‌లో 3.23 ఎకరాల భూమి సేకరించారు. ఎకరానికి రూ.14లక్షలు పరిహారంగా చెల్లించేందుకు నిర్ణయించినప్పటికీ రైతులు అంగీకరించకపోవడంతో కొంత కాలం పనులు చేపట్టలేదు. దీంతో మూడేళ్లుగా రోడ్డు పనులు మొదలు కాలేదు. అనేకసార్లు రైతులతో అధికారులు చర్చించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈనెల 30న కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోనే రైతులతో చర్చించి నష్టపరిహారంతో పాటు భూమి కోల్పోయిన రైతులకు టెక్స్‌టైల్



కొనసాగుతున్న పనులు

పార్క్‌లో 100 గజాల స్థలం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు అంగీకరించారు. దీంతో అప్రోచ్ రోడ్డు పనులను ఎస్‌డీసీ సుహాసిని, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి పర్యవేక్షణలో మొదలు పెట్టారు. వీరితో పాటు ఆర్డీఓ కొమురయ్య, తహసీల్దార్ వినయలత, సీఐ శ్రీనివాసురెడ్డి, ఎస్సై శ్రావణ్‌కుమార్, టీఎస్ఐఐసీ డీఈ శ్మరత్‌చంద్ర, ఏఈ ఆలోజీ ఉన్నారు.

భక్తుల సందడి

జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ పడమర కొండపై వెలసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ప్రతి ఏటా శ్రావణమాసంలో నెల రోజులపాటు లక్ష్మీనర్సింహస్వామి జాతర నిర్వహిస్తుంటారు. శ్రావణమాసం పూర్తికావస్తుండడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు శనివారం భక్తులు తరలివచ్చారు. కొండపై కోనేరులో భక్తులు స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. కొండ దిగువన సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి మొక్కులు సమర్పించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవీందర్ అన్నారు. ఘన్‌పూర్ యూపీహెచ్‌సీలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జ్వరాలపై ప్రజలు ఆందోళన చెందొద్దని, అవగాహన, అప్రమత్తత అవసరమన్నారు. ఇంటిపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. రెండు, మూడు రోజులు జ్వరంగా ఉంటే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనల పాటించాలని తెలిపారు.

చోరీలకు పాల్పడుతున్న దొంగల అరెస్ట్

- వివరాలు వెల్లడించిన డీసీపీ రాజమహేంద్రనాయక్

జనగామ: కాలనీల్లో రెక్కీ నిర్వహించి పక్కా ప్లాన్‌తో వరుస చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను పట్టుకుని రిమాండ్‌కు పంపినట్లు డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ పార్థసారథి, సీఐ దామోదర్‌రెడ్డితో కలిసి డీసీపీ వెల్లడించిన వివరాల ప్రకారం.. హనుమకొండ రెవెన్యూకాలనీ (కాజీపేట) బంగారి నరేశ్, వరంగల్ ఏనుమాముల మార్కెట్ వరంగల్‌కు చెందిన మహ్మద్ ఆసిఫ్ పాష ఇద్దరు స్నేహితులు. బంగారి నరేశ్ గోవాలో హోటల్ వ్యాపారం చేసుకుంటూ నష్టపోయాడు. ఇదే సమయంలో తన కొడుకు జెనెటికల్ సమస్య రావడం, వైద్య ఖర్చులు భరించలేని సమయంలో తిరిగి వరంగల్‌కు వచ్చారు. ఈక్రమంలో టైలరింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆసిఫ్ పాషతో నరేశ్‌కు పరిచయం ఏర్పడింది. సులువుగా సంపాదించడంపై దృష్టి సారించి, ఎవరూ లేని ఇళ్లపై రెక్కీ నిర్వహించి, మరుసటి రోజు రాత్రి దొంగతనాలు చేసేవారు. జనగామ, నర్సంపేట, కేయూసీ, భూపాలపల్లి, తొర్రూర్, సుబేదారి, వర్ధన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో వీరు



స్వాధీనం చేసుకున్న సొత్తును చూపిస్తున్న డీసీపీ

చోరీలకు పాల్పడినట్లు స్పష్టం చేశారు. శనివారం హనుమకొండ రోడ్డు రేణుకాఎల్లమ్మ ఆలయం వద్ద పోలీసులు తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు స్కోడా కారులో ఇటు వైపు వస్తూ పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేశారన్నారు. నిందితులను పట్టుకోగా 25తులాల బంగారు ఆభరణాలు, 137తులాల వెండి ఆభరణాలు, రూ.3,79,400, స్కోడా కారు, మొత్తంగా రూ.22,56,810 స్వాధీనం చేసుకుని, దొంగలను రిమాండ్ చేసినట్లు చెప్పారు. కేసును చేధించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సైలు భరత్, చెన్నకేశవులు, ఏఎస్సై శంకర్, కానిస్టేబుళ్లు రామన్న, రామకృష్ణ, అనిల్‌కుమార్, సురేశ్‌కుమార్, ఏఏఓ సల్మాన్ పాషలను సీపీ అంబర్‌కిషోర్ ఝా అభినందించి, రివార్డు ప్రకటించారని డీసీపీ తెలిపారు.

నేటినుంచి 'స్వచ్ఛత పక్వాడా'

- చెత్త రహిత దేశంపై విద్యార్థులకు అవగాహన
- పచ్చదనం, వ్యక్తిగత పరిశుభ్రతపై ర్యాలీలు

జనగామ: స్వచ్ఛ భారత్-అందమైన భారతదేశమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్కారు పాఠశాలల్లో 'స్వచ్ఛత పఖ్వాడా' కార్యకమానికి శ్రీకారం చుట్టాయి. 'స్వచ్ఛ భారత్ మిషన్'లో భాగంగా చెత్త రహిత భారతదేశంపై విద్యార్థులకు, సమాజానికి ఆదివారం(నేటి) నుంచి ఈనెల 15వ తేదీ వరకు కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించనున్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, అవసరం లేని సమయంలో ఎలక్ట్రానిక్ గాడ్జెట్ల వినియోగాన్ని తగ్గించడం, పేపర్స్ డేపై వివరిస్తారు. పాఠశాలల్లో పచ్చదనం, పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యవంతమైన జీవితమే లక్ష్యంగా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. పాఠశాల రోజువారీ విద్యాబోధనకు ఆటంకం కలుగకుండా షెడ్యూల్ ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. రోజువారీ కార్యక్రమాల డాక్యుమెంటేషన్ రిపోర్ట్‌ను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది. ప్రధానోపాధ్యాయులు ఈ ప్రోగ్రాంను పకడ్బందీగా అమలు చేయాల్సి ఉంటుంది.

రోజువారీ కార్యక్రమాలు..

మొదటి రోజు : విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించాలి.

2, 3వ రోజు : విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి.

4, 5వ రోజు : పాఠశాలను సమాజానికి చేరువ చేయాలి. స్థానిక ప్రజలు, విద్యావేత్తలతో విద్యార్థు



స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగంగా శనివారం ముందస్తుగా మొక్క నాటుతున్న ఉపాధ్యాయులు

లను మమేకం చేయాలి.

6వ రోజు : హరిత దినోత్సవం నిర్వహించాలి. పాఠశాలల్లో విద్యార్థులతో మొక్కలు నాటించాలి.

7,8వ రోజు : రోజువారీ కార్యక్రమాలపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించాలి.

9, 10వ రోజు : హ్యాండ్ వాష్ డేలో భాగంగా విద్యార్థులకు చేతులను శుభ్రం చేసుకునే పద్ధతులను నేర్పించాలి.

11వ రోజు : విద్యార్థులకు వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి.

12వ రోజు : పాఠశాల స్థాయిలో విద్యార్థులచే స్వచ్ఛతపై ఎగ్జిబిషన్ డే నిర్వహించాలి.

13, 14వ రోజు : ఉపాధ్యాయులు విద్యార్థులతో పాఠశాల స్వచ్ఛతపై ప్రణాళిక, కార్యాచరణ విధానాన్ని సిద్ధం చేయించాలి.

15వ రోజు : ముగింపు దినోత్సవం నిర్వహించాలి. ప్రముఖులను ఆహ్వానించాలి. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయాలని జిల్లా గుణాత్మక విద్య సమన్వయ అధికారి శ్రీనివాస్‌తో కలిసి డీఈఓ రాము తెలిపారు.

స్వర్ణ ప్రాశన

జనగామ: జిల్లా కేంద్రంలోని హైదరాబాద్‌రోడ్డు ఏకశిల బీఈడీ కళాశాల ఎదురుగా వేద పంచకర్మ వెల్‌నెస్ సెంటర్‌లో ఆదివారం డాక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు స్వర్ణ ప్రాశన వేశారు. జనగామతోపాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందమందికి స్వర్ణ ప్రాశన వేసినట్లు చెప్పారు.



చిన్నారులకు స్వర్ణప్రాశన వేస్తున్న డాక్టర్

గద్దర్ అవార్డులు అందజేత

స్టేషన్‌ఘన్‌పూర్/లింగాలఘణపురం: స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన రచయిత, గాయకుడైన బూరుగు రవిగౌడ్, లింగాలఘణపురం మండల కేంద్రానికి చెందిన గట్టగల సంజీవ తొర్రూర్‌లో జరిగిన గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా అవార్డును అందుకున్నారు.

మాజీ సర్పంచ్ మృతి బాధాకరం

దేవరుప్పుల : రాజకీయాలకతీతంగా అన్ని వర్గాలతో మమేకంగా ఉండే మాజీ సర్పంచ్ కొమ్మగళ్ల ఎల్లయ్య మరణం బాధాకరమని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం అన్నారు. శనివారం కడవెండిలో ఎల్లయ్య మృతదేహానికి బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ నాయకులు వేర్వేరుగా పూలమాల వేసి నివాళులర్పించారు. చింత రవి, హన్మంతు, రమేశ్, మహేశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సహకార సొసైటీలో యూరియా బస్తాలు

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ గోదాములో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ శనివారం తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్‌లను తీసుకొని సొసైటీ వద్దకు రావాలని సూచించారు.

ప్రతిభావంతుడు 'శంకరమంచి'

పాలకుర్తి టౌన్: ముప్పై మూడేళ్ల బోధనానుభవంతో విద్యార్థులలో తెలుగు భాష సంస్కృతులపై అభిమానాన్ని పెంచిన అధ్యాపకుడు, సాహితీమూర్తి డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ అని ఇగ్నో అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రమేశ్ అన్నారు. శనివారం పాలకుర్తి మండల కేంద్రాని చెందిన నవోదయ విద్యాలయం నిజాంసాగర్‌లో జరిగిన శ్యాంప్రసాద్ పదవీ విరమణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో విద్యాలయ ప్రిన్సిపాల్ సత్యవతి, ఎన్ఐ ఓఎస్ మాజీ రీజినల్ డైరెక్టర్ అనిల్‌కుమార్ రోటె, సాహితీవేత్త మోతుకూరి నరహరి, యోహనస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కొడకండ్ల: ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందిన రామవరం గ్రామానికి చెందిన గీత కార్మికుడు కునూరు అయిలయ్య కుటుంబానికి శనివారం బీసీ వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం తక్షణ సాయం అందజేశారు. బీసీ సంక్షేమ శాఖ తాడి టాపర్ కార్పొరేషన్ ద్వారా తక్షణ ఆర్థిక సాయంగా మంజూరైన రూ.25 వేల చెక్కును అయిలయ్య కుమారుడు సాయికుమార్‌కు జనగామలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి వెంకన్న, బాల్నె వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్: ఫాదర్ కొలంబో వర్ధంతి సందర్భంగా ఘన్‌పూర్ ఎస్సీ కాలనీకి చెందిన యువశక్తి యూత్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎం.వరుణ్ మాట్లాడుతూ ఫాదర్ కొలంబో నిరుపేదల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ప్రధానంగా విద్య, వైద్యంపై దృష్టి సారించారన్నారు. కొలంబో ఫాదర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షుడు కలకోట నివాస్, సీహెచ్.కరుణాసాగర్, ఎస్.అభిషేక్, నితిన్, నిశాంత్, విజిత్, అన్వేష్, సునీల్, యశ్వంత్, సలహాదారుడు రాజారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌కాలనీలో ఫాగింగ్

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని మోడల్‌కాలనీలో విషజ్వరంతో రెండు రోజుల క్రితం ఒకరు మృతిచెందగా గ్రామ పంచాయతీ, ఘన్‌పూర్ పీహెచ్‌సీ అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. కాలనీలో దోమలమందు స్ప్రే చేయడంతో పాటు ఫాగింగ్ చేపట్టారు. అదేవిధంగా కాలనీలో ఘన్‌పూర్ పీహెచ్‌సీ వారి ఆధ్వర్యంలో పైరెత్రమ్ స్ప్రే చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. కాలనీలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ వెంకటస్వామి, సూపర్‌వైజర్ సునంద, శేషయ్య, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

చిల్పూరు: సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రతీఒక్కరూ పరిశుభ్రత పాటించాలని మల్కాపూర్ పీహెచ్‌సీ డాక్టర్ కుశాలి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పర్యటించారు. ఈసందర్భంగా ఓ ఇంటి వద్ద నీరు నిల్వ ఉండడాన్ని గమనించిన ఆమె నీటి నిల్వల వల్ల వచ్చే సమస్యలను ప్రజలకు వివరించారు. ఎక్కువగా జ్వరాలు ఉన్న గ్రామాల్లో వెంటనే శిబిరాలను ఏర్పాటు చేయించి మందులు అందజేస్తున్నట్లు తెలిపారు.

పద్మశ్రీ గడ్డం సమ్మయ్యకు సన్మానం

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల శ్రీనివాసనగర్ కాలనీలో నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య దంపతులను సన్మానించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నెల్లుట్ల రవీందర్‌రావు మాట్లాడుతూ యక్షగానంలో ఎనలేని కృషి చేసి అవార్డు అందుకొని ఈ ప్రాంతానికే ఎంతో పేరు తెచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో కొడకండ్ల రాధాకృష్ణశర్మ, బొడిగె లక్ష్మీనారాయణ, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు దరఖాస్తు చేసుకోవాలి

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ వర్తించని రైతులు దరఖాస్తు చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో వారు శనివారం మాట్లాడుతూ ఆధార్ కార్డులో, లోన్ ఖాతా పేరులో తప్పులు ఉంటే బ్యాంకుకు వెళ్లి సవరణ చేసుకోవాలని అన్నారు. కుటుంబ నిర్ధారణకు వ్యవసాయ అధికారులు ఇంటికి వస్తారని తెలిపారు. పేర్లు సవరణ చేసుకోవడానికి ఈ నెల 7వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందన్నారు. రూ.2 లక్షల పైన రుణం ఉన్న రైతుల గురించి ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత రాలేదని తెలిపారు. సీఈఓ కాశ బాలస్వామి, ఏఈఓలు పాల్గొన్నారు.

ఆంజనేయ విగ్రహప్రతిష్ఠాపన వార్షికోత్సవం

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయ ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి విగ్రహప్రతిష్ఠాపన తృతీయ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. వేద పండితులు పిండిపోలు శ్రీనివాస్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీపీ కుమార్‌గౌడ్, రవిగౌడ్, చిరంజీవి, భలేశ్వరి, కృష్ణమూర్తి, వేద కుమార్, శ్రీధర్, ప్రియాంక, శ్రీనివాస్,పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహస్వామి జాతరకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంచూరి రంగయ్య రామలక్ష్మి ఇతర దాతల సహకారంతో స్థానిక రామాలయం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఆర్యవైశ్యులు నిర్వహించారు. చిట్టిమళ్ల కృష్ణమూర్తి, పాలకుర్తి రాజయ్య, బోనగిరి శ్రవణ్‌కుమార్ మాట్లాడారు.

సిద్ధేశ్వరాలయంలో శ్రావణమాస పూజలు



శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు

బచ్చన్నపేట: శ్రావణ మాస చివరి శనివారం సందర్భంగా మండలంలోని కొడవటూర్ గ్రామంలోని శ్రీ సిద్ధేశ్వరాలయంలో భక్తులు ఘనంగా పూజలను నిర్వహించారు. మండలంలోని చిన్న రామన్‌చర్లలోని స్వయంభూ రామలింగేశ్వరాలయంలో, బండనాగారం, కొన్నెలోని రామలింగేశ్వరాలయంలో శివ లింగాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలను నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ, ఆలయ సిబ్బంది బండారి శ్రీనివాస్, లక్ష్మీకాంత్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమమే శరణ్యం



నూతన కార్యవర్గ ప్రమాణంలో మహిపాల్‌రెడ్డి

దేవరుప్పుల : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమమే శరణ్యమని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆయూనియన్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ఎస్జీటీల పదోన్నతులు, బదిలీల ప్రక్రియలో జరిగిన అన్యాయంపై త్వరలో ఉద్యమకార్యాచరణతో ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేస్తూనే విద్యాశాఖ నిర్దేశిత లక్ష్యం చేరేందుకు శాఖపరంగా తోడ్పాటు అందించాలన్నారు. ప్రధానంగా గత ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీరని విఘాతం కలిగించిన పింఛన్ విధానం విషయంపై నిరసిస్తూ నేడు చేపట్టే విద్రోహదినం ఆందోళనకు సంపూర్ణ మద్దతు పలుకుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంబటి అంజయ్య (సింగరాజుపల్లి), గోలి తిరుపతిరెడ్డి(మాధాపురం), అసోసియేట్ అధ్యక్షులుగా శివగారి కిరణ్‌కుమార్ (నీర్మాల), మహిళా ప్రధాన కార్యదర్శిగా తాటి జ్యోతి (లక్ష్మణ్‌తండా), కార్యదర్శిగా పాండ్య (పెద్దమడూరు), రాష్ట్ర నాయకులు నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్, విజయ్‌పాల్‌రెడ్డి, శ్రీనివాస్, బీకోజి, సోమనారాయణ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న విద్యాసాగర్ రెడ్డి

జనగామ రూరల్: కార్యకర్తలు ప్రతి బూత్‌లో రెండు వందల సభ్యత్వం చేపట్టి బలోపేతానికి బీజేపీ కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిరికొండ విద్యాసాగర్ రెడ్డి అన్నారు. శనివారం లద్దునూరి మహేశ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సభ్యత్వ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొంతం శ్రీనివాస్, ఉపేందర్, విజయభాస్కర్, మహేందర్, అనిల్, శ్రీనివాస్, నవీన్, స్వామి, రవి పాల్గొన్నారు.

నర్మెట: పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలని, పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని కేఎస్సార్ గార్డెన్స్‌లో మండల కన్వీనర్ సాక్యం అనిల్ కుమార్, మండల శాఖ అధ్యక్షుడు రంగు మురళి అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సభ్యత్వ నమోదు కోసం 88000 02024 కు కాల్ చేసి లింక్ ద్వారా సభ్యత్వం పొందచ్చని తెలిపారు. జిల్లా కార్యదర్శి సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ ధరావత్ రాజు, ఆంజనేయులు, శ్రీనివాస్, రాజు, జహంగీర్ పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగికి విరమణ సహజం



తహసీల్దార్ యుగంధర్ దంపతులను సత్కరిస్తున్న ఆర్డీఓ కొమురయ్య, తదితరులు

రఘునాథపల్లి: ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, రెవెన్యూ శాఖలో తహసీల్దార్‌గా పురం యుగంధర్ 37 ఏళ్లుగా పని చేసి ప్రజా మన్ననలు పొందారని జనగామ ఆర్డీఓ కొమురయ్య, రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి కొనియాడారు. పదవీ విరమణ పొందిన తహసీల్దారు పురం యుగంధర్- నీరజ దంపతులను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ, సీఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో కష్టపడే ఉద్యోగులకు సమాజంలో గౌరవం, గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు, ఎస్సై నరేశ్, డీటీ విమల, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, సర్వేయర్ మహేందర్, ఎంఆర్ఐ శరత్‌చంద్ర, ఆర్ఐ శ్రీనివాసులు, ఏపీఎం సారయ్య, మాజీ ఎంపీపీ వరలక్ష్మినరేందర్, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు, పోకల శివకుమార్, నామాల బుచ్చయ్య, రమేశ్, రమేష్, గవ్వాని నాగేశ్వర్, దుబ్బాక నాగేశ్, హుస్సెన్, గొరిగ రవి తదితరులు పాల్గొన్నారు.